**Impact of climate change on pest incidence in rice fields of Nalgonda district**

Rice is grown as a major crop in Nalgonda district of Telangana State throughout the year. It is ravaged by a number of insect pests and diseases *viz.*, brown planthopper (BPH), stem borer, leaf blast, neck blast and sheath blight. The major reasons for the increased incidence of these biotic stresses are due to mono-culturing of HYVs, indiscriminate use of fertilizers and pesticides. Changing climatic conditions compounded the intensity and severity of the pest and disease scenario in this area. ICAR-IIRR in collaboration with ICRISAT is working on DST funded project "Rice-Pest and disease management for climate change adaption". In this connection, a team of Scientists (Drs. V Prakasam, D Krishnaveni, Ch Padmavathi, Chitra Shanker and K Basavaraj) from IIRR made an intensive survey on the occurrence of different insects and diseases of rice in Thripuraram, Miryalaguda and Thipparthi mandals of Nalgonda district on 14$^{th}$ March, 2019. Experts noticed the sheath blight incidence (20-30%) and severity (10-25%) in all three surveyed mandals, blast incidence (10-15%) and severity (40-50%) in Jangamreddi Gudem, Thipparthi mandal, and brown spot incidence (5%) and severity (10-20%) in Thripuraram mandal. Incidence of BPH and WPBH was recorded about 30% in Ragadapa, Trippuraram mandal and 25% white ear heads were noticed at Gollaguda, Nalgonda mandal. The scientists visited farmer's fields and interacted with farmers for creating awareness about the impact of climate change on rice insects and diseases. Farmers were also advised about adoption of improved management practices for effective control of biotic stresses. Besides this, a new semiochemical lure impregnated on plywood and placed in delta trap was installed in the farmer's field (Mr. Chinna Saidulu) to monitor the rice pests in climate change scenario.








# Eenadu, Nalgonda, 16.03.2019 (Telugu daily)

ఈనాడు
epaper.eenadu.net

## పంట పొలాలను పరిశీలించిన ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు

నీలాయిగూడెం (త్రిపురారం), న్యూస్‌టుడే : మండలంలోని నీలాయిగూడెంలో శుక్రవారం ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తల బృందం కోట చిన్న సైదులు పొలాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో యాసంగిలో వరి సాగు ఎక్కువగా సాగు చేశారన్నారు. తిప్పర్తి, మిర్యాలగూడ, త్రిపురారం మండలాల్లో పలు గ్రామాల్లో పంటలను పరిశీలించినట్లు తెలిపారు. వరికి ఎక్కువగా సుడిదోమ, ఆకు ముడత, కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు, మెడ విరుపు, పాము పొడ తెగులు ప్రతి ఏటా ఆశించి తీవ్రంగా నష్టం చేస్తున్నాయని అన్నారు. వాటి నివారణకు విచక్షణ రహితంగా పురుగు మందులను ఉపయోగించడం వల్ల పంటలకు కొత్త రకం తెగుళ్లు సోకుతున్నాయని తెలిపారు. నివారణ గురించి రైతులకు యాజమాన్య పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. చీడ పీడల పర్యవేక్షణకు నూతన సేమియా కెమికల్ కలిగిన డెల్టా ట్రాప్స్‌ను రైతుకు అందజేశారు. ఈ పరిశీలనలో పని తీరు ద్వారా చీడ పీడల ఉద్ధృతిని తెలుసుకుని సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రకాశం, కృష్ణవేణి, చిత్ర శంకర్, పద్మావతి, బసవరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నీలాయిగూడెంలో పంట పొలాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**Andhra Prabha, Nalgonda, 16.03.2019 (Telugu daily)**

# వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు



పంటపొలం వద్ద కోట చినసైదులు

**త్రిపురారం రూరల్, మార్చి 15 (ప్రభన్యూస్)** : భారతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల బృందం శుక్రవారం మండలంలోని నీలాయగూడెం గ్రామంలో గల వరిపొలాలను పరిశీలించింది. ఐఏఆర్ఆర్ శాస్త్రవేత్తల బృందం సభ్యులైన డాక్టర్ ప్రకాశ్, కృష్ణవేణి, చిత్రశంకర్, పద్మావతి, బసవరాజుల బృందం నీలాయగూడెం లోని కోట చిన సైదులు వరిపంటను పరిశీలించారు. జిల్లాలో ప్రధాన పంటగా రైతులు వరిని సాగు చేస్తున్నట్లు గుర్తించిన శాస్త్రవేత్తలు సుడిదోమ, కాండం తొలుచు పురుగు, అగ్గితెగులు, మెడ విరుపు తెగులు, పాముపొడ తెగులు వంటి వరిని ఆశించి రైతులను నష్టపరుస్తున్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటికి మారుతున్న వాతావరణ పరిస్థితులు తోడవుతున్నాయన్నారు. వీటి నివారణ కోసం డీటీఎస్ నిధులతో ప్రత్యేక ప్రాజెక్ట్ చేపట్టనున్నట్లు తెలిపారు. యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కోట చినసైదులు అనే రైతుకు చీడపీడల పర్యవేక్షణకై నూతన సేమ్యో కెమికల్ కలిగిన డెల్టా ట్రాప్స్‌ను అందించారు.